క్లుప్తంగా

దివ్యాంగులకు ఆర్థో వర్క్‌షాప్

మన్ననూర్: దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు, పరికరాలు ఇచ్చేందుకు రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు(ఆర్‌డీటీ) అచ్చంపేట కార్యాలయంలో ఆర్థో వర్క్‌షాప్ నిర్వహిస్తామని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ట్రై సైకిల్, వీల్‌చైర్స్, సంక చేతికర్రలు, ప్లాస్టిక్ కాలు, స్టిక్ తదితర కృత్రిమ అవయవాలను అందించేందుకు పరీక్షలు, మెజర్‌మెంట్స్ తీసుకుంటామన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలోని దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎలాంటి సందేహం ఉన్నా 8985618534, 94413857676 ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

దళితుల ఇళ్ల స్థలాలకు పట్టాలివ్వాలి

తెలకపల్లి: దళితుల ఇళ్ల స్థలాలకు పట్టాలివ్వాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని తాళ్లపల్లిలో ఇళ్ల స్థలాల్లో గుడిసెలు వేసుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 1983లో నాటి ప్రధాని ఇందిరమ్మ ప్రభుత్వ కాలంలో దళితులకు ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేసిందని, ఆ స్థలంలో కొంత స్థలం ఇళ్లు నిర్మించుకున్నారన్నారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న స్థలంలో పేదలకు పట్టాలు ఇచ్చేందుకు కలెక్టర్ చొరవ తీసుకోవాలని కోరారు. అంతటి కాశన్న లక్ష్మణ్, భాస్కర్, బాబు, విజయ్ పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ విడుదల

పెంట్లవెల్లి: మండల కేంద్రం పాతబస్టాండ్‌లో నూతనంగా డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణను 13న నిర్వహించనున్నట్లు అంబేద్కర్ కమిటీ మండల గౌరవ అధ్యక్షుడు బత్తిని రాము తెలియజేశారు. మంగళవారం విగ్రహం ఎదుట వాల్‌పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో బాలస్వామి, రాజు, కురుమయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వేసవి దుక్కులపై అవగాహన

లింగాల: వానాకాలం ప్రారంభమయ్యే నాటికి వేసవి దుక్కులు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి రైతులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని కోమటికుంట రైతు వేదికలో వేసవి దుక్కులు, యాసంగి వరి పైరుపై చీడపీడల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఓ పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. వేసవిలో పొలాలను బాగా దున్నుకోవడంతో తొలకరి వర్షాలకు నీరు భూమిలోకి బాగా ఇంకుతుందని అన్నారు. చీడపీడలు అంతరించి పోవడానికి అవకాశాలు ఉంటాయన్నారు. ఏఈఓ సురేందర్‌రెడ్డి, దయానంద్ రైతులు పాల్గొన్నారు.

రెగ్యులరైజ్ చేయాలి

కొల్లాపూర్: పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం కొల్లాపూర్‌లోని ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు సమావేశమయ్యారు. పంచాయతీ కార్యదర్శులకు నాలుగు సంవత్సరాల ప్రొహిబిషనరీ పిరియడ్ పూర్తయిందని, వారిని రెగ్యులర్ ఉద్యోగులుగా ప్రభుత్వం ప్రకటించాలని కోరారు. రాజు, ప్రేమ్‌చంద్, దామోదర్ తదితరులున్నారు.

పీఏసీఎస్‌ను సందర్శించిన సీఈఓ

లింగాల: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం(పీఏసీఎస్)ను మంగళవారం సీఈఓ లక్ష్మయ్య సందర్శించారు. ఈ సందర్భంగా బకాయిల వసూళ్లపై ఆరా తీశారు. బకాయిలను త్వరితగతిన వసూలు చేయాలని సూచించారు. పాత రుణాల రికవరీలు మెరుగ్గా ఉంటేనే కొత్త రుణాలు ఇవ్వడానికి వీలు ఉంటుందని తెలిపారు. పీఏసీఎస్‌లో బంగారు ఆభరణాలపై రుణాలను ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నట్లు చైర్మన్ హన్మంత్‌రెడ్డి సీఈఓ దృష్టికి తీసుకవెళ్లారు. పాండు, రాజు పాల్గొన్నారు.

గ్రామాల్లో తాగునీటిపై దృష్టి సారించండి

బిజినేపల్లి: వేసవికాలం సందర్భంగా ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరుగుతున్నందున సర్పంచ్‌లు, ఎంపీటీసీలు గ్రామాల్లో తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని బిజినేపల్లి జెడ్పీటీసీ హరిచరణ్‌రెడ్డి సూచించారు. మంగళవారం విలేకరులతో మాట్లాడారు. శ్రీశైలం ప్రాజెక్టులో నీటినిల్వ పూర్తిగా తగ్గడంతో తాగునీటి అవసరాలపై ప్రధానంగా దృష్టి సారించాలని, నాగర్జునసాగర్‌లో కూడా నీటిమట్టం కూడా తక్కువగా ఉందని అన్నారు. వేసవిలో బోర్లు వేయించాలని, తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలన్నారు.

కేసు నమోదు

బల్మూర్: మండలంలోని గట్టుతుమ్మెన్‌లోని శ్రీరామలింగేశ్వరాలయానికి చెందిన భూమిని ఆక్రమించిన నలుగురిపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శివానందంగౌడ్ తెలిపారు. గ్రామానికి చెందిన మధుగౌడ్ ఆలయానికి విరాళంగా ఇచ్చిన భూమిని ఆక్రమించడంతో పాటు చుట్టూ కడీలు పాతాడు. గ్రామపంచాయతీ వారు చెప్పినా.. ఖాతరు చేయకపోవడంతో కార్యదర్శి సమీరొద్దీన్ ఫిర్యాదు మేరకు అతనితో పాటు అందుకు సహకరించిన వారిపై కేసు నమోదు చేశామని తెలిపారు.


అచ్చంపేటలో నివాళి అర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు


వెల్దండలో ముదిరాజ్ సంఘం నాయకులు


ఉప్పునుంతలలో..


కోడేరులో ..

అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే..


వెల్దండ కస్తూర్బా గాంధీ పాఠశాలలో..


వంగూరులో..


మేడిపూర్‌లో..


కొల్లాపూర్‌లో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పిస్తున్న నాయకులు


నాగర్‌కర్నూల్ వామపక్ష పార్టీ ఆధ్వర్యంలో..


పెంట్లవెల్లిలో కేవీపీఎస్ నాయకులు


మన్ననూర్‌లో నినాదాలు చేస్తున్న నాయకులు


పెద్దకొత్తపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో ..

నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్ నియోజకవర్గాలు, మండల కేంద్రాల్లో వివిధ పార్టీల నాయకులు, కుల, దళిత సంఘాల నాయకులు, ప్రభుత్వ అధికారులు మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వెల్దండ, మేడిపూర్‌లో కస్తూర్బా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

■ కల్వకుర్తి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆధ్వర్యంలో పూలే జయంతి నిర్వహించారు. ఆయన ఆశయాలను సాధించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని అన్నారు.

■ మహిళా విద్యకు మార్గదర్శకుడు, వెనుకబడిన వర్గాల జీవితాల్లో సమూల మార్పుల కోసం జీవితాన్ని దారపోసిన మహనీయుడు మహాత్మా జ్యోతిబా పూలే అని మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్ అన్నారు. ఆర్డీఓ పాండు నాయక్, తహసీల్దార్ కృష్ణయ్య పాల్గొన్నారు.

■ కొల్లాపూర్‌లో పూలే విగ్రహానికి మాజీమంత్రి జూపల్లి కృష్ణారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, మార్కెట్ చైర్మన్ కిషన్‌నాయక్, మాజీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు రంగినేని జగదీశ్వరుడు, రాముయాదవ్, పరశురామ్, సీపీఎం, పలు ప్రజాసంఘాల నాయకులు నివాళి అర్పించారు.

– 'సాక్షి' నెట్‌వర్క్


బిజినేపల్లి పీహెచ్‌సీలో..


నాగర్‌కర్నూల్ సీఐటీయూ ఆధ్వర్యంలో


నాగర్‌కర్నూల్ బీఎస్పీ ఆధ్వర్యంలో


కల్వకుర్తిలో ఐక్యతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

పేదల ఆకలి తీర్చడం గొప్పవరం


అన్నదానాన్ని ప్రారంభిస్తున్న రమేశ్ బాబు

కల్వకుర్తి రూరల్: పేద ప్రజల ఆకలి తీర్చడం గొప్పవరమని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ జూలూరి రమేశ్ బాబు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో లయన్స్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా హాజరై రమేశ్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విశ్వవ్యాప్తంగా లయన్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అన్నదానం మహాదానమన్నారు. ఆకలితో అలమటిస్తున్న వారి కడుపునింపడం ఉన్నతమైన కార్యక్రమమని రమేశ్ బాబు చెప్పారు. 400 మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి వెంకటేశ్, రాజేందర్, కిషన్, శ్రీనివాస్, ప్రవీణ్, రాజేందర్, గోవింద కృష్ణయ్య పాల్గొన్నారు.

ఆయిల్‌పాం తోటలతో ఆర్థిక అభివృద్ధి


కొట్రలో తోటలను పరిశీలిస్తున్న అధికారులు

వెల్దండ: మండల పరిధిలోని కొట్రలో, కల్వకుర్తిలోని మాదారంలో రైతులు సాగుచేసిన ఆయిల్‌పాం తోటలను మంగళవారం ఆయిల్‌పాం కన్సల్టెంట్ డాక్టర్ బీఎస్ రావు, డాక్టర్ రితనమ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రైతులను ఆయిల్‌పాం సాగులకు ప్రొత్సహించడానికి ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందన్నారు. అయిల్‌పాం తోటలను సాగుచేయడంతో రైతులకు ఆర్థికంగా లాభాలు వస్తాయన్నారు. ఆసక్తి ఉన్న రైతులకు శిక్షణ అందించి సబ్సిడీ వివరాలను తెలియజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ఉద్యాన అధికారి ఎం.చంద్రశేఖర్ రావు, అనిల్, శివలీలా, మహేశ్వరి పాల్గొన్నారు.

ఉమామహేశ్వరంలో పూజలు


ఆలయంలో పూజలు చేస్తున్న అధికారులు

అచ్చంపేట రూరల్: శ్రీశైల ఉత్తర ముఖద్వారమైన ఉమామహేశ్వరంలో మంగళవారం భక్తులు పూజలు నిర్వహించారు. ఆడిటింగ్ శాఖ అధికారి వెంకటేశ్వర్‌రావుతో పాటు పలువురు ఆలయంలో పూజలు చేశారు. ఆలయ చరిత్రను ఈఓ శ్రీనివాసరావు వివరించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి వీరయ్యశాస్త్రి, సిబ్బంది పాల్గొన్నారు.

తెలకపల్లి మండల కేంద్రంలో

తెలకపల్లి: మండల కేంద్రంలో కురుమ, సొంటి వంశస్తులు స్థానిక ఎల్లమ్మ దేవాలయంలో ఎల్లమ్మకు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. నెల రోజుల కిందట ఎల్లమ్మ పెద్దపండుగలు నిర్వహించారు. నెల రోజులు పూర్తయిన సందర్భంగా మళ్లీ నెలసేవ సందర్భంగా ఎల్లమ్మ ఆలయం వద్ద సొంటి వంశస్తులు సంప్రదాయబద్ధంగా నెల పూజలు చేశారు. పటం వేసి బండారు చల్లుకున్నారు. చంద్రయ్య, వీరయ్య, సాంబశివుడు, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

సాహిత్య అభివృద్ధికి పాటుపడాలి


నివాళులర్పిస్తున్న సాహిత్య వేదిక నాయకులు

కందనూలు: సాహిత్యం వర్ధిల్లాలని, కవులు, సాహిత్యపరులు సాహిత్య అభివృద్ధికి పాటుపడాలని ప్రముఖ విద్యావేత్త భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని బస్టాండ్ సమీపంలో నూతనంగా నెలపొడుపు సాహిత్య, సాంస్కృతిక వేదిక జిల్లా కార్యాలయాన్ని భాస్కరరావు ప్రముఖ కళాకారుడు రాములుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలపొడుపు సాహిత్య, సాంస్కృతిక వేదిక ఐదేళ్లుగా సాహిత్య కార్యక్రమాలు, పుస్తకావిష్కరణ, కవితా గోష్ఠులు, కవిసమ్మేళనాలు, సదస్సులు నిర్వహిస్తుందని చెప్పారు. కవులను ప్రోత్సహించడానికి మహనీయుల పేరిట పురస్కారాలను వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం సంతోషదాయకం అన్నారు. కార్యాలయం ద్వారా కొత్త యువతరం సాహిత్యంలోకి తెచ్చేలా కృషిచేయాలని ఆకాంక్షించారు. అనంతరం మహాత్మ జ్యోతిబా పూలే, సావిత్రి బాయి పూలే చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రముఖ కళాకారుడు గుడిపల్లి నర్సింహారెడ్డి, రెడ్‌క్రాస్ నాయకులు శ్రీధర్, నెలపొడుపు సంస్థ అధ్యక్షుడు వనపట్ల సుబ్బయ్య, గౌరవాధ్యక్షుడు మోహన్, వహీద్‌ఖాన్, మద్దిలేటి, కాశన్న, ఇంద్రీస్, మురళీధర్‌రావు, బాలపీరు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ మోటార్ వైరు చోరీ

కల్వకుర్తిటౌన్: మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మారాసిపల్లిలో చింతమోని శివకుమార్‌కు చెందిన వ్యవసాయ బోరుమోటార్ వైరు చోరీకి గురైందని మంగళవారం కల్వకుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. శివకుమార్ కేఎల్‌ఐ కాల్వలో బోరుమోటార్ వేసి పంటలకు సాగునీరు అందిస్తున్నాడు. ఇటీవల కాల్వలో నీరు రాకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తులు మోటార్‌కు ఉన్న వైరు చోరీ చేశారు. 200 మీటర్ల వైరును సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారని ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలియజేశారు.

అనుచిత వ్యాఖ్యలు సహించం

కల్వకుర్తి రూరల్: యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి ప్రయత్నించడం వారి అవివేకమైన భారత జాగృతి సమితి విద్యార్థి విభాగం జిల్లా కన్వీనర్ గణేశ్ దారమోని అన్నారు. మంగళవారం కల్వకుర్తిలో విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని ఉపేక్షించే పరిస్థితి లేదని హెచ్చరించారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

కల్వకుర్తి టౌన్: పట్టణంలో దోబీఘాట్ల నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరయ్యాయని పట్టణ రజక సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ సత్యంతో పాటుగా, కౌన్సిలర్లు, రజక సంఘం నాయకులు పాలాభిషేకం చేశారు. భోజిరెడ్డి, సైదులు, మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

నాయకుల సంతాపం

కొల్లాపూర్: పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జహిదాబేగం(35) సోమవారం రాత్రి ఆమె నిద్రలోనే గుండెపోటుకు గురై మృతిచెందారు. ఆమె మృతదేహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. రంగినేని జగదీశ్వరుడు, రాముయాదవ్, కాంతారావు తదితరులున్నారు.

మినుము సాగుపై శిక్షణ

బిజినేపల్లి: మండలంలోని మంగనూర్‌లో రైతువేదిక వద్ద వ్యవసాయశాఖ అధికారులు మినుము సాగుపై రైతులకు శిక్షణ, అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో రైతులకు 45పాకెట్లు (ఒకటి నాలుగు కిలోలు) ఉచితంగా అందించారు. ఏఈఓ హరీష్, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యక్తికి గాయాలు

తెలకపల్లి: విద్యుత్ తీగలు తగిలి ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం మండల కేంద్రానికి చెందిన కొమ్ము వెంకటేశ్ తెలకపల్లి సమీపంలో కూలి పని కోసం వెళ్లాడు. పని చేస్తుండగా.. ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలాయి. ప్రమాదంలో కడుపునకు తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనంలో నాగర్‌కర్నూల్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న వెంకటేశ్‌ను ఎంపీపీ కొమ్ము మధుతో పాటు టీఆర్‌ఎస్ నాయకులు సురేశ్ తదితరులు పరామర్శించారు.

ఆట వస్తువుల పంపిణీ

ఉప్పునుంతల: స్థానిక బాలుర ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని బీజేపీ అచ్చంపేట అసెంబ్లీ నాయకులు శ్రీకాంత్ భీమా, ఆటవస్తువులు అందజేశారు. సైదులు యాదవ్, శ్రీనునాయక్, రమేష్ పాల్గొన్నారు.

బల్మూర్: పూలే జయంతిని పురస్కరించుకుని మండలంలోని గోదల్‌లో దాత పండుగ జగదీశ్వర్‌రెడ్డి అందజేసిన ప్యాడ్లు, పెన్నులు గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు రిటైర్డు జీహెచ్‌ఎం రుక్మారెడ్డి చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేశారు.

చలివేంద్రం ప్రారంభం

కల్వకుర్తి రూరల్: ప్రభుత్వం ఇస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ బాలాజీ సింగ్ అన్నారు. పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో ఆర్టీసీ ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం బాలాజీ సింగ్ ప్రారంభించారు.

'తెలంగాణ అభివృద్ధికి ప్రధాని గొడ్డలిపెట్టు'


కల్వకుర్తి: తెలంగాణ అభివృద్ధికి నిధుల కోత విధించడంతో పాటు అడుగడుగున అడ్డు తగులుతున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణ అభివృద్ధికి గొడ్డలిపెట్టుగా మారారని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ధ్వజమెత్తారు. మంగళవారం పట్టణంలోని సాయిబాలాజీ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ విలేకరులతో మాట్లాడారు. తొలుత ఈ నెల 13న నిర్వహించే ఆత్మీయ సమ్మేళనం ఏర్పాట్లను పరిశీలించడంతో పాటు అదే రోజున కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ పాలక మండలి ప్రమాణస్వీకార ఏర్పాట్లకు సంబంధించి పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ విలేకరులతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం సమాంతర ధృవాలుగా సాగుతున్నాయన్నారు. అభివృద్ధిని జీర్ణించుకోలేని కేంద్ర ప్రభుత్వం అడ్డుపుల్లలు వేస్తూ.. అడ్డుకునే ప్రయత్నం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే ఆలోచనతో కేంద్రం ప్రయత్నిస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో సమన్వయం లేదన్నారు. ఒకవైపు రేవంత్ రెడ్డి, మరోవైపు భట్టివిక్రమార్క వేర్వేరుగా పాదయాత్రలు చేస్తుండటమే ఆ పార్టీ పరిస్థితికి నిదర్శనమన్నారు. ముచ్చటగా మూడోసారి పార్టీ అధికారంలోకి రావడంతో పాటు సీఎంగా కేసీఆర్ బాధ్యతలు చేపడుతారని అన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, వైస్ ఎంపీపీ గోవర్ధన్, మార్కెట్ చైర్మన్ విజయ్‌గౌడ్, మధు, చెన్నకేశవులు పాల్గొన్నారు.

సోదరభావంతో మెలగాలి


కసిరెడ్డికి పండ్లు తినిపిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కల్వకుర్తి: సమాజంలోని ప్రతిఒక్కరూ కులమతాలకు అతీతంగా స్వేచ్ఛా సోదరభావంతో మెలగాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని పట్టణంలోని ముస్లిం మైనార్టీలకు అబుబాకర్ ఫంక్షన్ హాల్‌లో ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ అన్ని పండుగలను సమానత్వంతో చూడటంతో పాటు పండుగలకు కానుకలు అందిస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీల ఉపవాస దీక్షను ఎమ్మెల్సీ విరమింపజేశారు. పార్లమెంట్ సభ్యులు రాములు, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, జెడ్పీ వైస్‌చైర్మన్ బాలాజీ సింగ్, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్, జెడ్పీటీసీ భరత్‌ప్రసాద్, గోలి శ్రీనివాస్‌రెడ్డి, ముస్లింలు పాల్గొన్నారు.

ఉపాధి పనుల తనిఖీ


కోడేరులో పనులు పరిశీలిస్తున్న నటరాజు

కోడేరు: మండలంలోని పస్పులలో ఉపాధిహామీ పనులను డీఆర్‌డీఓ నటరాజు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కూలీలు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉపాధి పనులు చేసుకోవాలని సూచించారు. పెండింగ్‌లోని కూలి డబ్బులను త్వరలో కూలీల ఖాతాలో జమ చేస్తామన్నారు.

ప్రతి కూలికి పని కల్పించాలి

పెద్దకొత్తపల్లి: వేసవిలో ఉపాధి కూలీలందరికి పని కల్పించే బాధ్యత ఉపాధి సిబ్బందిపై ఉందని డీఆర్‌డీఓ నటరాజన్ అన్నారు. ఆదిరాల, జొన్నలబొగుడ, సాతాపూర్ గ్రామాల్లో మంగళవారం ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కూలీలు 2 మీటర్ల పొడవు, 1 మీటర్ వెడల్పు, 1 మీటర్ లోతు మట్టిని తొలగిస్తే రూ.270 కూలి పడుతుందని తెలియజేశారు. ఆయన వెంట టెక్నికల్ అసిస్టెంట్లు మణిరాం, వెంకటేష్, శ్రీనివాసులు, భద్రాచలం, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.